# బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి

- వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- కార్మికుల సంక్షేమమే ధ్యేయం
- మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి
- పలు కార్మిక సంఘాల కార్మికులతో ఆత్మీయ పలకరింపు

వనపర్తి, నవంబర్ 27 : బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పాత మార్కెట్ యార్డులో సోమవారం పలు కార్మిక సంఘాలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ పలకరింపులో మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఎవరికీ ఏ అవసరం వచ్చినా తనకు నేరుగా ఫోన్ చేసినా, మెసేజ్ చేసినా స్పందిస్తానన్నారు. కార్మిక సంఘాలకు కావాల్సిన భవనాలను ఇప్పటికే కొన్ని ఏర్పాటు చేశామని మరికొన్ని త్వరలోనే చేపడుతామన్నారు. ప్రభుత్వం పేదల కోసం గ్యాస్ ధరను సబ్సిడీ కింద రూ.400లకే ఇవ్వనున్నదన్నారు. రాష్ట్రంలో రైతులకు మేలు జరిగితే దానికి అనుసంధానంగా అనేక కార్మిక వ్యవస్థలకు ఉపాధి లభిస్తుందన్న ఆలోచనతో వ్యవసాయానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పించిందని, దానితో మార్కెట్ యార్డులోని కార్మికులకు ఉపాధి లభిస్తుందన్నారు. అలాగే రైతు బీమా తరహాలో తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి కేసీఆర్ బీమాను అందించనున్నారన్నారు. నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాను తప్పా ఎవరి లాభపేక్షం చేయడం లేదన్నారు. కొత్త మార్కెట్ యార్డులో కావాల్సినంత స్థలం ఉంది, అక్కడ కార్మికులకు కావాల్సిన వసతుల కోసం తోడ్పాటునందిస్తామన్నారు. అలాగే పాత మార్కెట్‌లో కూడా వారికి కావాల్సిన దానిపై కూడా దృష్టి సారించి ఏర్పాటు చేసుకుందామన్నారు. కార్యకర్తలు, నాయకులు ప్రతిఒక్కరూ కార్యదక్షతతో బంధువులు, స్నేహితులను కలిసి ఈనెల 30న కారుగుర్తుకు ఓటు వేసేలా శ్రమించాలన్నారు. దీనికి ఐదేండ్లులో కష్టపడి నియోజకవర్గాన్ని పెద్దఎత్తున నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. నాకు తోడుగా మాజీ ఎంపీ రావుల



కార్మికుల ఆత్మీయ పలకరింపులో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

ఉన్నారని, ఏ సమస్య అయి నా ఆయన సలహా సూచనలతో ముందుకు వెళ్తానన్నారు. ఇప్పుడు నియోజకవర్గంలో ప్రజలకు ఇద్దరం అందుబాటులో ఉండి ప్రజలకు మరిన్ని సేవలందిస్తామన్నారు.

### కార్మికుల సంక్షేమమే ధ్యేయం

మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఐదేండ్లుగా గతంలో జరగనంత అభివృద్ధిని వనపర్తిలో నిరంజన్‌రెడ్డి చేసుకొచ్చారన్నారు. సమస్యలన్నింటిని మంత్రి తీరుస్తారని మీరందరికీ వాగ్ధానం చేస్తున్నానన్నారు. నియోజకవర్గంలో కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ఆయన వెంట ఉండి చేయించుకుందామన్నారు. ఇలాంటి నాయకుడిని మనందరం మరోసారి గెలిపించుకొని అసెంబ్లీకి పంపించుకొవాల్సిన బాధ్యత ఉందన్నారు. గతంలోనే ఆటో యూనియన్ సంఘానికి స్థలం తీసుకున్నామని దాని నిర్మాణానికి తోడ్పాటునందిస్తారన్నారు. మీ పనులు చూసుకుంటునే బీఆర్ఎస్ అభ్యర్థి కోసం కొంత సమయం వెచ్చించి కారుగుర్తుకు ఓటు వేసేలా మనందరం కష్టాపడుద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, పట్టణ అధ్యక్షుడు పలుస రమేశ్‌గౌడ్, మార్కెట్ రాష్ట్ర డైరెక్టర్ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు తిరుమల్, నీలస్వామి, పలు కార్మికుల సంఘాల నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

### పెబ్బేరులో 300మంది బీఆర్ఎస్‌లో చేరిక

పెబ్బేరు, నవంబర్ 27 : అన్ని వర్గాల అభున్నతికి కృషి చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. పెబ్బేరులో పలు సంఘాలు, పార్టీలకు చెందిన 300మంది నాయకులు సోమవారం మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సగర, ఆరెకటిక, బొలేరో వాహన సంఘాల నుంచి వచ్చిన వారు, శాఖాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలకు ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటి వరకు తాను నియోజకవర్గంలో ఏ వర్గాన్ని విస్మరించలేదన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి తనవంతుగా చేయూతనందించానని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కృష్ణస్వామి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి, నాయకులు బుచ్చారెడ్డి, ఆంజనేయులుసాగర్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

# బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి

- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట, నవంబర్ 27 : కాంగ్రెసోళ్లు కుర్చీ కోసం పాకులాడుతుంటే.. సీఎం కేసీఆర్ ప్రజల కోసం పనిచేసే వ్యక్తి, అలాంటి తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వడ్డెవాట, చర్లపల్లి తదితర గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి ఎన్నుకోకపోతే ఐదేండ్లు అందరం బాధపడాల్సి వస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో లబ్ధిపొందిన కుటుంబాలు కేసీఆర్‌కు అండగా నిలవాలని అప్పుడే మరింత అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. తెలంగాణలో జరిగిన అభివృద్ధి దేశంలో ఏ రాష్ట్రంలో జరగలేదని అన్నారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను చూసి మరోసారి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అంతకు ముందు ప్రదీప్ గౌడ్, బాలమణెమ్మలు మాట్లాడుతూ అట్టడుగు వారిని అవమానించే వ్యక్తిని ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టడం , అలాంటి వ్యక్తికి మనం ఓటు వేస్తే ఆ పాపం మన చుట్టే తిరుగుతుందన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరికలు

మండలంలోని వడ్డెవాట, వడ్డెవాట తండా, పాత జంగమాయపల్లి, కొత్తకోట పట్టణానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నుంచి నాయకులు ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంతమౌనిక, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్, చందూగౌడ్, సంధ్య, లక్ష్మీకాంతారెడ్డి, సంజీవరెడ్డి, నర్సింహగౌడ్, లక్ష్మి, పూల్యానాయక్, త్యాగరాజునాయక్, శ్యామ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనూజీ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# రైతు జీవితాలతో కాంగ్రెస్ చెలగాటం

- మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న అయ్యప్ప స్వాములు

వనపర్తి, నవంబర్ 27: రాష్ట్రంలో 2.5 కోట్ల రైతుల కుటుంబాల జీవితాలతో కాంగ్రెస్ నీచ రాజకీయం చేస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఖిల్లాఘణపురం మండల కేంద్రం, జిల్లా కేంద్రాల్లో మంత్రి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వారి స్వప్రయోజనాల కోసం ఎంతకైన దిగజారుతుందన్నడానికి రైతుబంధును ఆపడమే నిదర్శన మన్నారు. వారి రాజకీయ లబ్ధి తప్పా కాంగ్రెస్‌కు ఏమీ పట్టవన్నారు. మళ్లీ దశ ఉద్యమంతో తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేయాలని చూస్తుందని, దానిని ప్రజలు గుర్తించాలన్నారు. తాత్కాలికంగా కాంగ్రెస్ రైతుబంధును అడ్డుకోగలదెమో కానీ డిసెంబర్ 3 తర్వాత అడ్డుకోలేరన్నారు. కాంగ్రెస్‌లో ఒక నేత రైతుబంధు ఎందుకు అంటా డు..మరొకరు 24గంటల కరెంట్ ఎందుకు అంటారు.. వారి మాటాల్లోనే తెలుస్తుంది, తెలంగాణ వ్యవసాయంపై వారికి ఉన్న ప్రేమనో..కక్ష్యనో అర్థమవుతందన్నారు.

### మీ ఆశీస్సులే నాబలం, బలగం

మీ ఆశీస్సులే నాబలం, బలగమని పనుల కాలంలో కూడా ఇంతమంది రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. పట్టణానికి నర్సింగాయిపల్లి బంగారు తునక..పాతపట్టణం అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో మాత శిశు సంరక్షణ కేంద్రం, పీజీ కళాశాల ఇక్కడ ఏర్పాటు చేశామన్నారు. త్వరలోనే ఆర్డీవో కార్యాలయం సైతం ఏర్పాట్లు కానున్నదన్నారు. కాంగ్రెస్ ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటూ ఆరు గ్యారెంటీలలో ప్రజలను నట్టేట ముంచాలని మోసపూరి వాగ్ధానాలు చేసుందన్నారు. నియోజవకవర్గంలో 3,250 డబుల్ బెడ్రూం ఇండ్లును పూర్తిచేసి నిరుపేదలకు అందించామన్నారు.

### బీఆర్ఎస్‌లోకి అయ్యప్ప స్వాములు

ఖిల్లా ఘణపురం మండలకేంద్రానికి చెందిన రాంరెడ్డితోపాటు 10మంది వివిధ పార్టీల నుంచి మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

# అభివృద్ధి ప్రదాతకు మరోసారి అవకాశం ఇవ్వాలి

- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి




మండలకేంద్రంలో ప్రచారంలో నిర్వహిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

అమరచింత, నవంబర్ 27 : 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని, తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అద్భుత ప్రగతి సాధించిందని , అభివృద్ధి ప్రదాత కేసీఆర్ మరోసారి అవకాశం ఇచ్చి సీఎం చేయాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలో ని చింతరెడ్డిపల్లి, ఈర్లదిన్నె, మిట్టనందిమల్ల, నందిమల్ల ఎక్స్‌రోడ్డు, క్రిష్ణంపల్లి, నందిమల్ల, మస్తీపూర్, చంద్రఘడ్, సింగంపేట తదితర గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే చిట్టెం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ గ్రామాల్లో మహిళలు ఎమ్మెల్యే చిట్టెంకు మంగళహారుతులతో స్వాగతం పలికారు. అనంతరం సాయంత్రం అమరచింతలో రోడ్‌షో నిర్వహించి మాట్లాడారు. తొమ్మిదేండ్ల పాటు దేశాన్ని పాలిస్తున్న బీజేపీ అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేసిందని విమర్శించారు. మక్తల్ నియోజకవర్గంలోని బీడు భూములకు సాగునీరు తెచ్చేందుకు చిట్టెం నర్సిరెడ్డి బీమా ప్రాజెక్టును తీసుకొస్తే మక్తల్ నుంచి బీజేపీ అభ్యర్థిగా ఉన్న జలేందర్‌రెడ్డి ఆనాడు బీమా ప్రాజెక్టు గుత్తేదారు ఉండి కమీషన్ల కోసం ప్రాజెక్టును ఇష్టరాజ్యంగా కట్టడంతో అమరచింత, ఆత్మకూర్ మండలాలకు సాగునీరు రావడం లేదన్నారు. అలాంటి పెద్ద మనిషి హైదరాబాద్‌లో మత కలహాలు సృష్టించి జైలుకెళ్లిన మరో మనిషిని తీసుకొచ్చి నాపై లేని పోని ఆరోపణలు చేయిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలు గమనించి 30న జరిగే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి ఆంజనేయులుగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, మార్కె ట్ కమిటీ చైర్మన్ రాజు, మాజీ జెడ్పీటీసీ రాజేందర్‌సింగ్, మండల అధ్యక్షుడు రమేశ్, పట్టణ అధ్యక్షుడు నర్సింహులుగౌడ్ తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి

ఖిల్లాఘణపురం, నవంబర్ 27 : రాష్ట్రంలో పదేండ్లలో వందేండ్ల అభివృద్ధిని చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మండలకేంద్రంతోపాటు మండలంలోని పర్వతాపూర్ గ్రామం లో సోమవారం ఆయన ఇంటింటి ప్రచారం చేపట్టారు. అనంతరం నాయకులతో మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి దేశంలో ఏ రాష్ట్రంలో జరగలేదని, దేశానికి తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా నిలిపిన ఘనత సీఎం కేసీర్‌కే దక్కుతుందన్నారు. ప్రతిపక్షాల పార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దని తెలంగాణ రాకముందు, వచ్చాక రాష్ట్రంలోని పరిస్థితులు, అభివృద్ధిని చూసి ఆలోచించి ఓటు వేయాలన్నారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలో సీఎం కేసీఆర్, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి చేరారని, నియోజకవర్గ అభివృద్ధిలో తాను భాగస్వామినవుతానన్నారు. ఎన్న డూ లేని విధంగా వనపర్తి నియోజకవర్గంలో బీడు భూములన్నీ సాగులోకి వచ్చాయని అందుకు మంత్రి నిరంజన్‌రెడ్డి గొప్ప కృషి ఫలితంగా ప్రతి ఎకరాకు సాగునీరు తీసుకొచ్చి సస్యశ్యామలం చేశారన్నారు. నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన పచ్చని పంటలతో గ్రామాలన్నీ కళకళలాడుతున్నాయన్నారు. వనపర్తిని విద్యాపర్తిగా మంత్రి చేసి చూపించారని, మెడికల్, ఇంజినీ



నాయకులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి

రింగ్, నర్సింగ్, మత్స్య కళాశాలలతో మరిన్ని కళాశాలలను తీసుకొచ్చి పేద విద్యార్థులకు విద్యను అందిస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో ని యోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మం త్రి నిరంజన్‌రెడ్డిని గెలిపించుకుని నియోజకవర్గంలో మిగిలిపోయిన అభివృద్ధిని చేసుకుందామన్నారు.